# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 412 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,మంగళవారం.15.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION
HAIR PROBLEMS
BEFORE
AFTER
ARAVINDA
AYURVEDA
HAIR OIL
- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP
- MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS
REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.
TELANGANA & ANDHRA PRADESH
CONTACT : 8886084055


## సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలతో తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటు ఈ బోనాల పండుగ ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని, శాంతిని ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నట్లు తన సందేశంలో పేర్కొన్నారు. అలాగే అమ్మవారిని దర్శించుకున్న విజువల్స్ తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు

## నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించాం మంత్రి సీతక్క





**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**

తెలంగాణ గాంధీభవన్‌లో ఆదివారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతం, నామినేటెడ్ పోస్టుల భర్తీపై చర్చించామని మంత్రి సీతక్క మీడియాతో తెలిపారు. నేతల మధ్య అభిప్రాయ బేధాలు, క్రమశిక్షణ చర్యలపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు చక్కటి వాతావరణంలో సమావేశం జరిగిందని వెల్లడించారు.

## మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు గోవాకు అశోక్ గజపతిరాజు

**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**




కేంద్ర ప్రభుత్వం మూడు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొత్త గవర్నర్ల నియామకాలను ఆమోదించారు. హర్యానా, గోవాతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం లడఖ్ లకు కొత్త గవర్నర్లను నియమించినట్లు రాష్ట్రపతి భవన్ సోమవారం (జులై 14) ప్రకటన వెలువరించింది. కొత్త గవర్నర్లలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన పూసపాటి అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా నియామకం అయ్యారు. హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్ ను నియమించారు. యూనియన్ టెరిటరీ లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా నియామిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతకు ముందు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బి.డి.మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి.. అంతకు ముందు లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బి.డి.మిశ్రా రాజీనామాను ఆమోదించిన రాష్ట్రపతి.. మిశ్రా స్థానంలో జమ్మూ కశ్మీర్ డిప్యూటీ సీఎంగా పనిచేసిన కవిందర్ గుప్తాను నియమించారు. దీంతో లడఖ్ తో పాటు గోవా, హర్యానా గవర్నర్ల నియామకాన్ని ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నారు. దీంతో లడఖ్ తో పాటు గోవా, హర్యానా గవర్నర్ల నియామకాన్ని ఆమోదిస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన అశోక్ గజపతి రాజు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు. ఎన్డీఏ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. సుదీర్ఘ రాజకీయ, పాలనా అనుభవం ఉన్న ఆయనను గోవా గవర్నర్ గా నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. పీఎస్ శ్రీధరన్ పిల్లై స్థానంలో ఆయన గోవా గవర్నర్ గా బాధ్యతలు తీసుకోనున్నారు. ప్రొఫెసర్ గా సుదీర్ఘ అకడమిక్ అనుభవం ఉన్న అషిమ్ కుమార్.. రాజకీయ విశ్లేషకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనను హర్యానా గవర్నర్ గా నియమించారు. ఇక కవీందర్ గుప్తా బీజేపీ సీనియర్ నాయకులు. జమ్మూ కశ్మీర్ ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు. లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ బి.డి.మిశ్రా రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో కవీందర్ గుప్తాను నియమించారు.

## నేడు రేషన్ కార్డుల పండగ

### కొత్తగా 3.58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
### పదేళ్ల తర్వాత తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ
### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**



తెలంగాణలో ఇవాళ కొత్త రేషన్‌కార్డుల పండగ జరగబోతోంది. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ చేయబోతోంది ప్రభుత్వం. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో లాంఛనంగా ప్రారంభిస్తారు సీఎం రేవంత్‌రెడ్డి. కొత్తగా రాష్ట్రంలో 3,58,187 రేషన్ కార్డులు జారీ చేయనున్నారు. దీని ద్వారా 11,11,223 మందికి లబ్ధి చేకూరుతుంది. దీంతో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 95,56,625కి చేరనుంది. పాత కార్డుల్లో 4,41,851 మంది కొత్త సభ్యులను చేర్చుతున్నారు. ఈ విస్తరణతో మొత్తం 15,53,074 మందికి రేషన్ ప్రయోజనం కలుగుతుంది.

కొత్త రేషన్ కార్డుల జారీ, పేర్లను చేర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా రూ. 1150.68 కోట్ల అదనపు ఆర్థిక భారం పడుతుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో నారాయణపేట జిల్లాలో నిర్వహించిన సభ ద్వారా ఇప్పటికే 2,03,156 కొత్త కార్డులు మంజూరు చేశామని గుర్తుచేశారు. ఆ కార్డుల ద్వారా 5,90,488 మంది లబ్ధిదారులు, పాత కార్డుల్లో అదనంగా చేర్చిన 6,39,784 మంది సభ్యులతో కలిపి మొత్తం 12,30,272 మంది రేషన్ అందుకుంటున్నారని వివరించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శకతతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

పదేళ్ల తర్వాత తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నారు. అంతేకాదు, ఇంత పెద్దమొత్తంలో కొత్త కార్డులు ఇవ్వడం కూడా ఇదే మొదటిసారి. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 50,102 కొత్త కార్డులు రాబోతున్నాయి. ఆ తర్వాత కరీంనగర్ జిల్లాలో 31,772 కొత్త రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నారు. కొత్త కార్డుల జారీ తర్వాత 6,67,778 రేషన్‌కార్డులతో మొదటిస్థానంలోకి వెళ్లబోతోంది హైదరాబాద్. ములుగు జిల్లాలో అత్యల్పంగా 96,982 కార్డులు మాత్రమే ఉండనున్నాయి.

## ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయనుంది

**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ జూలై 14**



రేపు (14 వ తేదీ) సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో నిర్వహించే కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా నిర్దేశించిన ప్రజా ప్రభుత్వం కొత్తగా ఈ రేషన్ కార్డులను జారీ చేయనుంది. తిరుమలగిరిలో ఏర్పాటు చేసే బహిరంగ సభ వేదికగా లబ్ధిదారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి తో కలిసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

## మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్!

**గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ జూలై 14**

మంగళగిరిలో చెత్త తరలింపు, రోడ్లపై గుంతలు పూడ్చేందుకు ఆధునాతన వాహనాలు ఉండవల్లి నివాసంలో వాహనాలను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నారా లోకేష్ అధికారులు ఛాలెంజ్ గా తీసుకుని వంద రోజుల్లో గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. స్వచ్ఛతలో మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ ను నెం.1గా తీర్చిదిద్దేలా సుమారు రూ.4.40 కోట్ల విలువైన ఐదు అధునాతన వాహనాలను మంత్రి నారా లోకేష్ లాంఛనంగా ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు రెండు రిఫ్యూజ్ కాంపాక్టర్ మెషిన్ వాహనాలు, రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలతో పాటు బీటీ రహదారుల గుంతలు పూడ్చే అధునాతన పాత్ హెూల్ రోడ్ రిపేర్ వాహనాన్ని ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ జెండా ఊపి ప్రారంభించారు. చెత్తను తరలించేందుకు బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో వినియోగిస్తున్న రూ.1.91 కోట్ల విలువైన రెండు కాంపాక్టర్ వాహనాలు రాష్ట్రంలోనే మొదటిసారిగా మంగళగిరి నగరపాలక సంస్థకు అందుబాటులోకి వచ్చాయి. ట్రాక్టర్లు, ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను ఈ కాంపాక్టర్ వాహనాల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించనున్నారు. ఎంటీఎంసీ పరిధిలో బీటీ రోడ్లపై ఎప్పటికప్పుడు గుంతలు పూడ్చేందుకు రూ.1.48 కోట్ల విలువైన పాత్ హెూల్ రిపేర్ వాహనంతో పాటు సుమారు రూ.1.2 కోట్ల విలువైన రెండు స్వీపింగ్ మెషిన్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. స్వచ్ఛ మంగళగిరి సాధనకు ఈ అధునాతన వాహనాలు దోహదపడనున్నాయి.

ఈసందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ..

మంగళగిరిని గుంతలు లేని రోడ్లు ఉన్న నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు వంద రోజుల ఛాలెంజ్ ను అధికారులు స్వీకరించాలన్నారు. వంద రోజుల తర్వాత రోడ్లపై ఏమైనా గుంతలు ఉంటే వాట్సాప్ లేదా స్వచ్ఛాంధ్ర యాప్ ద్వారా ప్రజల



నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఛాలెంజ్ ను తాము స్వీకరిస్తున్నామని, స్వచ్ఛతలో మంగళగిరిని నెం.1 తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా అధికారులు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీం బాషా, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరాం, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ టీడీపీ అధ్యక్షులు పడవల మహేష్, ప్రధాన కార్యదర్శి షేక్ రియాన్, మంగళగిరి మండల టీడీపీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకట్, తాడేపల్లి పట్టణ టీడీపీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి దారా దాసు, తాడేపల్లి రూరల్ టీడీపీ అధ్యక్షులు దాసరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ఎంటీఎంసీ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఈ రాము తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కీలక సమవేశానికి సోనియా పిలుపు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14కాంగ్రెస్ పార్లమెంటరీ స్ట్రాటజిక్ గ్రూప్ సమావేశం ఈనెల 15న జరుగనుంది. దీనికి కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ సోనియాగాంధీ అధ్యక్షత వహించనున్నారు. ఆమె తన నివాసమైన జన్పథ్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ భేటీలో ఖర్గే, రాహుల్ తో సహా కాంగ్రెస్ ముఖ్యనేతలు పాల్గొనున్నారు.



# ప్రశ్నించే గొంతుక మీద హత్యయత్నం చేయడం దుర్మార్గమైన చర్య. ఎల్ హెచ్ పి ఎస్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు సునీల్ నాయక్...




వరంగల్ జిల్లా జులై, 14నివాస్ న్యూస్ ప్రతినిది:-తీన్మార్ మల్లన్న కు వ్యక్తులు టార్గెట్ కాదు, సమస్యలే టార్గెట్! ఆ సమస్యల గురించి ప్రస్తావించినప్పుడు పరోక్షంగా ఆ సమస్యకు కారకులు అయిన వాళ్ళు ఆటోమేటిగ్గా టార్గెట్ అవుతారు. మల్లన్న కంచం, మంచం అనే పదాలు వాడినాడు, తెలంగాణ బాషా లో కొన్ని కులాలకు ఉప కులాలు ఉంటాయి... వారు వారు వారిని ప్రతి సంవత్సరం వరిదగ్గర డబ్బులు తీసుకోవడం జరుగుతుంది, వారికి కంచం పొత్తు అంటే (తినడం, అడగడం, కుల కథలు చెప్పడం పండగలు చేయడం,)మంచం పొత్తు అంటే (ఒకరికి ఇంటి పిల్లను మిన్స్ అమ్మాయిని వాళ్లకు ఇవ్వకపోవడం )అంటే ఇయ్యం అందుకోకపోవడం.... ఎవరి తోనైనా మాట్లాడే టప్పుడు తెలంగాణ యాస, బాషా లో మంచం పొత్తు లేదు కానీ కంచం పొత్తు వున్నది అంటారు.కానీ అది ఉద్దేశ్య పూర్వకంగా అనలేదు, బుద్దినవాళ్ళు ఎవ్వరూ కూడా అలాంటి పదాలు మహిళాల మీద ఉద్దేశ్య పూర్వకంగా వాడరు, అది ఫ్లోలో వచ్చిందే తప్ప కావాలని అనింది కాదని అందరికీ తెలుసు గతంలో హుజురాబాద్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాజీ మహిళ గవర్నర్ తమిళసాయి సౌందర్యనని ఉద్దేశించి ఏమన్నాడు మరచిపోయరా. ఆనాడు పాడి కౌశిక్ రెడ్డి కూడా ఉద్దేశ్య పూర్వకంగా అనలేదు అతను కూడా ఫ్లోలోనే అనేశాడు, ఇలాగే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిని పగల గొట్టారా ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఉద్దేశించి నిండు అసెంబ్లీలో వైఎస్ఆర్ ఇవాళ్ల నువ్వు నీ అమ్మ కడుపున ఎందుకు పుట్టానని అనుకోవాలని అన్నాడు, అనాడు ఇంటిని ఇలాగే పగలగొట్టారా ఆనాడు వైస్సార్ కూడా ఫ్లోలోనే అన్నాడు.ఇలా ప్రతిదానికీ దాడి చేసుకుంటూ పోతే చూసే ప్రజలు హర్షించరు, చిదిరించుకుంటారు. అంతకు ఏమైనా ఇబ్బందులు వుంటే చట్టం వుంది చట్ట ప్రకారం వెళ్ళాలి, కోర్టులకు సమాధానం చెప్పుకుంటారు. ఈరోజు నిజమైన అంగరక్షకులని చూశా నేను, వాళ్ళ డ్యూటీ వేల కట్టలేనిది, తమ ప్రాణాలను అడ్డు పెట్టీ మల్లనని కాపాడారు, శభాష్అంగరక్షకులారా.. శభాష్!ఇంత పెద్ద బీసీ ఉద్యమంలో కూడా బీసీల మీద దాడులు చేయడానికి వెనుకాడడం లేదు, దీనిని ప్రతి బీసీ సంఘం ఖండించవలసిన అవసరం ఉంది, ఈరోజు మల్లన్న మీద జరగొచ్చు కానీ రేపు మి మీద కూడా దాడి జరుగుతుంది, కావున అన్ని బీసీ సంఘాలు ఏకమై దీనిని ఖండించవలసిన బాధ్యత ప్రతి ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం ల పైన ఉంది అని సునీల్ నాయక్ చెప్పడం జరిగింది....

# సిల్వర్ షోరూమ్ ను లాంచ నంగా ప్రారంభించినమంత్రి నారా లోకేష్



విజయవాడ నివాస్ న్యూస్ జూలై 14.

విజయవాడ గవర్నర్ పేటలోని ఎఫ్ఎమ్ ప్లాజాలో మంగళగిరికి చెందిన వ్యాపారవేత్త చల్లా నాగరాజు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన దేవి ధామ్ సిల్వర్ షోరూమ్ ను లాంఛనంగా ప్రారంభించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

# కర్రెగుట్టల్లో హైటెన్షన్



ములుగు నివాస్ న్యూస్ జూలై 14

కర్రెగుట్లలో మరోసారి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ములుగు జిల్లా ముకునూరుపాలెం అటవీ ప్రాంతంలో ప్రెజర్ బాంబ్ పేలడంతో బలగాలు అప్రమత్తమయ్యాయి. కర్రెగుట్ట శివారు ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. అనుమానితులు సంచరిస్తున్నారనే సమాచారం అందడంతో బలగాలు అక్కడికి చేరుకుని కూంబింగ్ నిర్వహిస్తున్నారు. కాగా మావోయిస్టుల్లో ప్రముఖులను ఆపరేషన్ కగార్ పేరుతో హతమార్చిన విషయం తెలిసిందే. కొంతమంది పోలీసుల ఎదుట కూడా లొంగిపోయారు.

# వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (96) దరఖాస్తులు స్వీకరించారు.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 14నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మిక్కిలినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాధికగుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి కలెక్టరు (96) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు......

# వైద్యం కోసం చలవాది ప్రకాష్ మిత్రబృందం చే ఆర్థిక సహాయం








నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ మార్కెట్లో కూరగాయలు అమ్ముకునే పుల్లయ్య,పార్వతమ్మ దంపతుల మనవడు పదిహేడు సంవత్సరాల వయసు గల శివ అనే బాలుడు కి రెండు కిడ్నీ లు చెడిపోయి ఆరోగ్యపరంగా వైద్య పరంగా చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉండగా ఆ బాబు కుటుంబ సభ్యులు మెడిసిన్ డబ్బులు కోసం

వర్తక సంఘం కన్వీనర్

చలవాది ప్రకాష్ దగ్గరికి వచ్చి సహాయం అడిగారు. అడిగిందే తడవుగా చలవాది ప్రకాష్ వారి మిత్రబృందం సహకారంతో 17,500-00 రూపాయలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఎదుటివారు ఆపదలలో ఉన్నప్పుడు ఎంతో కొంత సహాయం చేసినా వారికి అది చాలా మేలు చేస్తుందని, మా దగ్గరికి వచ్చిన వాళ్ళకి లేదనకుండా మాకు చేతనైనంత సహాయం ఎప్పుడూ కూడా చేస్తూనే ఉన్నామని ఇక ముందు కూడా చేస్తూనే ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చలవాది ప్రకాష్, రాజ్యలక్ష్మి, పెనుగొండ కార్తీక్, నాళ్ళ రామ్మూర్తి, కొండ్లె శ్రీనివాస్,నరిగే బ్రదర్స్,వసుంధర జ్యువెలరీ, మాలే రాజేష్, కొత్తగుండ్ల కుటుంబరావు, జూలూరి మణి, రవీందర్ రెడ్డి, రాయపూడి భాస్కరరావు, శేగు జనార్ధన్, వేణు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# బీసీ కాలనీ నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని, ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ యువజన సంఘం,మక్తల్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండల కేంద్రంలో. అంబేద్కర్ యువజన సంఘం. ఆధ్వర్యంలో బి.సి కాలనీలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్థలంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని,ప్రహరీ కంచెను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు పృధ్వీరాజ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డిటిఎఫ్ అంబేద్కర్ యువజన సంఘం బుడగ జంగాల హక్కుల పోరాట సంఘాల వంటి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ కాలనీలోని బుడగ జంగాలకు చెందిన పేద పిల్లల ప్రాథమిక విద్య కోసం పాఠశాల మంజూరు కొరకు చేపట్టిన అనేక ఆందోళన కార్యక్రమాల ఫలితంగా రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో బుడగజంగల బి.సి కాలనిలో ఇటీవల నూతంగా ఎర్పాటు చేయబడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన దాదాపు 572 గజాల.స్థలంలో.కొంతమంది అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే పాఠశాల ప్రహరీ చుట్టూ కంచెనుఏర్పాటు చేసి,ఆ యొక్క పాఠశాల స్థలంను పరిరక్షించి పిల్లల చదువులు సజావుగా సాగేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షులు పోలప్ప,నాయకులు బ్యాగరి శ్రీహరి తల్వార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి పెళ్లైన రెండు నెలలకే విషాదం



వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జులై 14

తెలంగాణ వరంగల్(D) నెక్కొండకు చెందిన విష్ణువర్ధన్(30)కు భద్రాద్రి(D) ఇల్లెందుకు చెందిన యువతితో మే 2న వివాహమైంది. విష్ణు సాఫ్ట్‌వేర్ కాగా వారాంతపు సెలవు కావడంతో భార్యను కలిసేందుకు ఇల్లెందుకు వచ్చాడు. ఖమ్మంలో షాపింగ్ చేసేందుకు బైక్‌పై ఇద్దరూ వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కిందపడ్డారు. అదే సమయంలో వెనక నుంచి వచ్చిన ట్రాక్టర్ దంపతులపై నుంచి వెళ్లింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తీసుకెళ్తుండగా విష్ణువర్ధన్ మృతి చెందాడు. పెళ్లైన రెండు నెలలకే విషాదం నెలకొనడం కలచివేస్తోంది.

# రైళ్లలో ఇక భద్రతకు పెద్దపీట చీమ చిటుక్కుమన్నా తెలిసిపోతుంది!

## ప్రయాణికుల భద్రతపై రైల్వే శాఖ కీలక నిర్ణయం
## 74 వేల రైలు కోచ్ లలో సీసీ కెమెరాలు
## ఇప్పటికే ట్రయల్స్ నిర్వహణ

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14




ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ, రైల్వే శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న 74,000 రైలు కోచ్‌లలో త్వరలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తలుపుల వద్ద ఈ కెమెరాలు అమర్చనున్నారు. ఈ చర్య ప్రయాణికుల భద్రతను గణనీయంగా మెరుగుపరుస్తుందని, ప్రయాణికులను లక్ష్యంగా చేసుకునే దుండగులు మరియు ముఠాలను నిరోధిస్తుందని అధికారులు భావిస్తున్నారు. నార్తర్న్ రైల్వేలో లోకో ఇంజన్లు మరియు కోచ్‌లలో విజయవంతంగా సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ నిర్వహించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం జరిగిన ఒక సమావేశంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ బిట్టూ మరియు రైల్వే బోర్డు అధికారులు లోకోమోటివ్‌లు మరియు కోచ్‌లలో సీసీటీవీ కెమెరాల ట్రయల్స్ మరియు ఏర్పాటు యొక్క పురోగతిని సమీక్షించారు. ప్రతి రైలు కోచ్‌కు డోమ్ తరహా నాలుగు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో ప్రవేశ మార్గంలో రెండు కెమెరాలు ఉంటాయి. అదేవిధంగా, ప్రతి లోకోమోటివ్‌లో ఆరు సీసీటీవీ కెమెరాలు ఉంటాయి. వీటిలో ఒకటి ముందు వైపు, ఒకటి వెనుక వైపు మరియు రెండు వైపులా ఉంటాయి. లోకో యొక్క ప్రతి క్యాబ్‌లో (ముందు మరియు వెనుక) ఒక డోమ్ సీసీటీవీ కెమెరా మరియు రెండు డెస్క్-మౌంటెడ్ మైక్రోఫోన్‌లు అమర్చబడతాయి. గంటకు 100 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగంతో ప్రయాణించే రైళ్లలో కూడా మరియు తక్కువ వెలుతురు ఉన్న పరిస్థితుల్లో కూడా అధిక-నాణ్యత గల దృశ్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని వైష్ణవ్ రైల్వే అధికారులను కోరారు. ఇండియా ఏఐ మిషన్‌తో భాగస్వామ్యంతో, సీసీటీవీ కెమెరాల ద్వారా సేకరించిన డేటాపై కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగాన్ని అన్వేషించాలని రైల్వే మంత్రి అధికారులను ప్రోత్సహించారు.

# ప్రయాణికుల భద్రతకు రైల్వేశాఖ కీలక నిర్ణయం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

దేశవ్యాప్తంగా రైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు 15 వేల లోకోమోటివ్‌లు, 74 వేల బోగీల్లో సీసీ కెమెరాలు అమర్చాలని రైల్వేశాఖ నిర్ణయం

# బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పరామర్శ..



హనుమకొండ నివాస్ న్యూస్ జూలై 14

నమస్తే తెలంగాణ జిల్లా ఫోటోగ్రాఫర్ కోరే అరవింద్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఈరోజు హనుమకొండలోని ముత్య హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ముత్య హాస్పిటల్ లో అడ్మిట్ అయిన కోరే అరవింద్ కు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాసరెడ్డి, ఎట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోర్టుల రంగంలో పిపిపి

గ్రేటర్ విశాఖ బ్యూరో : దేశంలోని మేజర్ పోర్టుల్లో పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానంతో భవిష్యత్తులో అనేక సంస్కరణలను పోర్టుల రంగంలో తీసుకురానున్నామని కేంద్ర పోర్టులు, షిప్పింగ్, జలరవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్ వెల్లడించారు. సంస్కరణలతో బంగాళాఖాతం తీరం చుట్టూ వాణిజ్య కారిడార్ అభివృద్ధితోపాటు ఈ దేశాల్లో టూరిజం ప్రగతికి, క్రూయిజ్ షిప్‌ల రాకపోకలకు అనువైన వాతావరణం ఏర్పడబోతుందన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ 14 మేజర్ పోర్టుల ద్వారా ప్రస్తుతం ఏటా 1600 మిలియన్ టన్నుల సరుకు రవాణా జరుగుతోందని, 2047 నాటికి దీన్ని పది వేల మిలియన్ టన్నులకు తీసుకెళ్లనున్నామని తెలిపారు. విశాఖలోని నోవోటల్ హోటల్‌లో బిమ్స్‌టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్) దేశాల కాన్‌క్లేవ్ సోమవారం ప్రారంభమైంది. ఇండియా, బంగ్లాదేశ్, భూటాన్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థారులాండ్ దేశాల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన సోనోవాల్ ఈ కాన్‌క్లేవ్‌ను ప్రారంభించారు.

# రాజన్ బాబు పరామర్శించిన బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్





వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 14వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గలోని 40 వ డివిజన్ ఉర్సు బొడ్రాయి ప్రాంతానికి చెందిన కన్నతల్లి పౌండేషన్ మరియు కన్నతల్లి వృద్ధాశ్రయమం చైర్మన్ కొండమీది రాజన్ బాబు వారి తల్లి కొండమీది అనంతమ్మ గురువారం మరణించిన వార్త తెలుసుకొని వారి నివాస గృహానికి చేరుకొని వారిని పరామర్శించారు తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్ రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం వరంగల్ తూర్పు నియోజకవర్గం నగర యూత్ అధ్యక్షులు నాగుల సాగర్ కొండమీది రమేష్ గణేష్ తూర్పు నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన సూచనలకు అడ్డుపడుతున్న నాయకులు ఎవరు?

**నిష్క్రియ ప్రభుత్వం పై ప్రశ్నలు?**
**అన్నదాతలను మోసం చేసిన మధ్యవర్తులు..!**
**రైతుల కన్నీళ్లు తుడవలేని పాలకులు.**
**పిట్ట శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది**




Grievance Status for registration number : PMOPG/D/2025/0115764
Grievance Concerns To
Name Of Complainant
Shri PITTA SRINIVASA REDDY
Date of Receipt
19/06/2025
Received By Ministry/Department
Prime Minister's Office
Grievance Description
FRANK
Grievance Document
Current Status
Case closed





**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ – జూలై 14**

ములుగు జిల్లా నూగురు వెంకటాపురం, వాజేడు, కన్నాయిగూడెం మండలాల్లో బహుళజాతి కంపెనీలు సరఫరా చేసిన నకిలీ జొన్న విత్తనాల వలన రైతులు భారీ నష్టాలు పాలయ్యారు. వేల ఎకరాల్లో పంటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఇది కేవలం వ్యవసాయ విఫలం కాదు ం వ్యవస్థనే నమ్మి నష్టపోయిన రైతు బతుకుల వైఫల్యం!

ప్రజల ప్రశ్నలు – ఎవరు సమాధానం చెబుతారు?

మార్చి 15 మరియు జూన్ 24, 2025న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఇచ్చిన సూచనలకు అడ్డుపడుతున్న నాయకులు ఎవరు?

నకిలీ విత్తనాల వ్యవహారంలో బాధ్యులైన గోడవర్తి నరసింహమూర్తి, ముడుంబా శ్రీనివాసులపై నిర్బంధ చట్టం ( పిడి యాక్ట్) ప్రకారం చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు?

2025 మార్చి 18న అధికారులు 'చర్యలు తీసుకుంటాం' అన్న హామీ ఏమైంది?

బహుళజాతి కంపెనీలు రైతుల పేరుతో ప్రీమియం రూపంలో రూ.25 నుండి రూ.50 కోట్లు వసూలు చేశారని తెలిసి కూడా – ఆ మొత్తాన్ని రైతులకు ఎందుకు ఇవ్వలేదు?

పంట నష్టంతో రైతులు చనిపోయి ఐదు నెలలు గడిచినా... ఇప్పటి వరకు కుటుంబాలను పరామర్శించకపోవడమేంటి?

కొంతమందికి రూ.200, మరికొంతమందికి రూ.176 పరిహారం చెల్లించడం కేవలం అవమానకరమే కాదు – అన్యాయమైన చర్య కాదా?

2025 జూలై 7న వాజేడు మండలంలో రైతు కుటుంబాలకు కనీసం రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసినా స్పందన లేదు, ఎందుకు?

విత్తన మాఫియా, ఇసుక మాఫియా, గంజాయి మాఫియా, భూ మాఫియా సిండికేట్ బృందాలపై సీబీఐ, ఆదాయ పన్ను శాఖ విచారణ చేపట్టాలని రైతులు డిమాండ్ చేసినా ప్రభుత్వం స్పందించదేమిటి?

రైతుల తరఫున పోరాడిన న్యాయవాదులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడం 'రైతు ప్రభుత్వానికి' న్యాయమా?

కేసీఆర్ ప్రభుత్వాన్ని అదే కారణాల వల్ల విమర్శించిన , ఇప్పుడు అదే తీరులో నడుచుకుంటూ పోవడమేమిటి?

మీ చేతిలో పి.డి యాక్ట్ అనే శక్తివంతమైన చట్టం ఉన్నా, దాన్ని అమలు చేయకుండా నేరస్తులను రక్షించడం ఎందుకు?

రైతుకు న్యాయం జరగాలంటే – సమాధానం చెప్పాల్సింది ఇప్పుడు మీరు..!

ఈ దేశానికి జీవం పోసేది రైతు. కానీ ఇప్పుడు అదే రైతు బతుకు చీకట్లోకి నెట్టివేయబడ్డాడు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన సూచనలను రాష్ట్రంలో కొందరు నాయకులు అడ్డుకుంటుండటం బాధాకరం. అన్నదాతల కు బాసటగా నిలుస్తానన్న వ్యవసాయ శాఖ మంత్రి మీ మాట నిలబెట్టుకోండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జలగం వెంగళరావు, తర్వాత అంతటి ప్రతిష్టాత్మక పేరు తెచ్చుకున్న,అనే జిల్లా ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేశారా రైతు పంటల కన్నీళ్లను గౌరవించని పాలకులకు గద్దెమీద కూర్చోవడానికి నైతిక అర్హత ఉందా? రైతు గళానికి న్యాయం కావాలి భూమాఫియా సిండికేట్ బ్యాచ్ మీద చర్యలు తీసుకొని ఈడి విచారణ జరిపి తప్పు చేసిన వారిని తీహార్ జైలుకు తరలించాలని రైతుల విజ్ఞప్తి ఆలస్యం తక్షణమే తీరాలి..!

# ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు..!

**పౌరస్వామ్యం నుంచి లంచస్వామ్యం వరకు !**
**ప్రజల న్యాయానికి పతనగీతమా?"**
**"న్యాయం అడిగినవారికి నిర్లక్ష్యం !**
**లంచమిచ్చినవారికి తక్షణమే పరిష్కారం..!"**
**ప్రజా ధర్మ గళం ప్రజల గొంతుకగా..!**
**చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజా ధర్మ పార్టీ**



**నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి, జూలై 14**

ప్రభుత్వ కార్యాలయాల్లో న్యాయం కోసం పరుగులు పెడుతున్న సామాన్యుడి గాథ ప్రతి మెట్టు వెనుక ఒక వేదన ప్రతి ఫైల్ వెనుక ఒక లంచం! ములుగు నుంచి మహబూబాబాద్ వరకు... వాజేడు నుంచి వెంకటాపురం వరకు... ప్రతీ జిల్లా కార్యాలయం ఎదుట నిలిచిన సామాన్యుడి ఆశలు అవినీతి అధికారుల అలసత్వంలో మాయమవుతున్నాయి.

వ్యవస్థ చుట్టూ తిరుగుతున్న ప్రజల వేదన:

ఒక దరఖాస్తు పరిష్కారం కావాలంటే వందసార్లు మెట్టు ఎక్కాల్సిన బాధ!

న్యాయం అడిగిన రైతు ఏడడుగులు వేసినా, ఫైల్ మాత్రం టేబుల్ కదలదు!

"మీ ఫైలు ఇంకా మండలానికి వెళ్ళలేదు" అన్న పదమే పదే వినిపించేది!

" ప్రభుత్వ కార్యాలయాల్లో కలాన్ని కదిలించలేని సామాన్యుడా ...?

కాసులే ఫైళ్ళ కదలికకు కారణమా..?

ప్రజల గళాన్ని మూసివేసే విధంగా వ్యవస్థలు పనిచేస్తున్న ఈ రోజుల్లో

న్యాయాన్ని కొన్నవాడికి లేఖ వస్తుంది, అడిగినవాడికి అవమానం దక్కుతుంది!

రైతు కన్నీటి వేదన:

"ఏడు సార్లు ప్రజావాణిలో పెట్టాను సార్ ఒక్క స్పందన లేదు!"

వెంకటాపురం రైతు వేదన

ఇది ప్రజాస్వామ్యమా ? లేక అధికారుల చేతిలో బందీ అయిన "లంచ–రాజ్యం"నా?

బాధ్యత గల ప్రశ్నలు:

ధనంతో న్యాయం... బీదోడికి భయం ఎందుకు?

ఫైల్ కదలాలంటే కలం కాదు – కనకమే అవసరమా?

పౌరుడిగా పన్నులు చెల్లించినా సేవలు ఎందుకు కొలతల ద్వారా వస్తున్నాయి?

వేమన పద్యంలో ప్రతిబింబించిన నేటి నిజం:

"ధనమున్ వదలదు ధర్మంబు చూడదు
మనుష్యుడైనను మృగంబై బతికెదడు
కనకంబు కంటే కనికరము గొప్పదయా
తెలిసినవాడు చెడడు సుమతీ!"

ఈ పద్యం నేడు తెలంగాణ ప్రభుత్వ వ్యవస్థకు అద్దం పట్టుతోంది.

ప్రజా ధర్మ పార్టీ హెచ్చరిక:

"నిజాయితీగా పని చేసే అధికారులను ఒంటరులను చేయకండి.

అవినీతికి దాసోహమయ్యే పాలకులను నిలదీయండి.

ప్రతి పేదవాడి కన్నీటికి మేమే గళం.

న్యాయ పోరాటం కోసం ప్రాణత్యాగానికైనా వెనుకడుగు లేదు!"

చుంచు కుమార్, ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

మీరు పన్నులు చెల్లించే పౌరులు

మీరు సేవలు అడిగే హక్కుతో పుట్టినవారు

మీరు మౌనంగా ఉండకండి – ప్రజా గళంగా మారండి!

"ఇక కార్యాలయం చుట్టూ తిరగొద్దు– అధికారులు చట్టాన్ని నిలబెట్టేలా ప్రశ్నించండి!"

ఇది ఉద్యమానికి నాంది:

ఇది సామాన్యుని దుఃఖ గాథ కాదు – ఉద్యమ నినాదం!

ఇది పత్రికా వార్త కాదు – ప్రజల గుండెతాళం!

ఇది ఉద్యమాల ఉప్పెన కావాలి – న్యాయం కోసం ఉద్యమించాల్సిన సమయం ఇది!

జనాలకు ఇతిబోధ సందేశం:

"న్యాయాన్ని కొనే పాలకుల మౌనాన్ని ఛేదించాలి
ప్రజల నినాదంతో వ్యవస్థను మేల్కొలపాలి!"

ఇక చాలు ప్రజల న్యాయం – అధికారుల నోట్లతో కాదు ప్రజా గళంతో నిర్ణయించాలి!

# మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ తెలంగాణ పేరి ట విడుదలైన లేఖలు

నూ గూరు వెంకటాపురం నివాస్ న్యూస్ జూలై 14ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్ర పరిధిలోని పలు గ్రామాల్లోని రహదారులపై మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు సోమవారం వెలిశాయి. మావోయిస్టులను ఉద్దేశిస్తూ మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరిట విడుదలైన ఈ లేఖలు సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా అక్కల్లారా మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యుడికి ఆశా కిరణ అయిందా? మీ పోరాటం ఆత్మసంతృప్తినిచ్చిందా? ప్రజాధరణ కోల్పోయిన మీ ఉద్యమ బాట ఇప్పుడు మూడు వారిన భూమిలా మారిపోయింది అంటూ విమర్శలు చేయడం జరిగింది. మూవీస్ అగ్ర నాయకులను ఉద్దేశించి ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వదిలి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో భాగస్వాములు అవ్వండి అడవిని విడిచి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి. ఆయుధాలు




మనకొద్దు ప్రజా మోద మార్గమే ముద్దు మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి వినియోగించండి అంటూ పిలుపు ఇచ్చారు ఈ కరపత్రాలు వెలువడిన స్థానికంగా కలకలం రేపాయి


# టి టి డి లో అన్యమస్తులపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన బోర్డు మెంబర్ భాను ప్రకాష్..



**తిరుమల నివాస్ న్యూస్ జూలై 14**

టి టి డి.లో దాదాపు వెయ్యి మంది అన్యమతస్తులు ఉన్నట్లు తెలుస్తోంది ఇంటింటి సర్వే చేసి అన్యమతస్తులను గుర్తించి ఉద్యోగాల నుంచి తొలగించాలి వచ్చే బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనపై నిర్ణయం తీసుకుంటాము గత జగన్ పాలనలో హిందూ వ్యతిరేక రాజ్యం నడిచింది నాస్తికుడిని టీటీడీ చైర్మన్ చేసిన ఘనత గత వైసీపీ ప్రభుత్వానిది

# ఢిల్లీలో యువతి 'మిస్సింగ్' మిస్టరీమృతదేహం లభ్యం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**

త్రిపురకు చెందిన ఓ 19 ఏళ్ల యువతి స్నేహ దేవ్‌నాథ్ ఢిల్లీలో అదృశ్యమైన విషయం తెలిసిందే. గత ఆరు రోజులుగా ఆమె కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. చివరకు సిటీలోని యమునా నది ఒడ్డున యువతి మృతదేహం లభ్యమైనట్లు తెలిసింది. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు కూడా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. జులై 7న ఢిల్లీలోని సిగ్నేచర్ బ్రిడ్జ్ వద్దకు క్యాబ్‌లో వెళ్లిన ఆమె.. అప్పటి నుంచి కనిపించకుండా పోయి.. తాజాగా శవమై కనిపించింది.

# భవన నిర్మాణ సామాగ్రిని దొంగిలిస్తున్న ముఠా అరెస్ట్

## -సెంట్రింగ్ సామాగ్రి నిల్వ ఉంచిన స్తావరం పై పోలీసుల దాడి
## -రూ.5 లక్షల విలువైన సామాగ్రి స్వాధీనం

అమీన్పూర్: జులై 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం చేసి అక్రమంగా నిల్వ ఉంచిన భారీగా నిల్వవుంచిన స్కాఫోల్డింగ్,సెంట్రింగ్ మెటీరియల్ స్తావరం పై పోలీసులు దాడి నిర్వహించారు. ఒఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) వద్ద నిల్వ ఉంచిన రూ.5 లక్షల విలువైన నిర్మాణ పరికరాలను అమీన్పూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం జూన్ 21, 22 తేదీలలో ఈ అక్రమ నిల్వలపై కేసు నమోదు చేసిన అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో అంజన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వివిధ రకాల




నిర్మాణ సామగ్రిని గుర్తించారు. వీటిలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించే పలు రకాల పైపులు, గోడల బార్లు, స్కాఫోల్డింగ్ వస్తువులు, ఇతర నిర్మాణ పరికరాలు ఉన్నాయి. ఈ అక్రమ నిల్వపై స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. రహదారుల సమీపంలో ఇలాంటి మెటీరియల్ నిల్వ చేయడం వల్ల ప్రజలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పోలీసు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పటాన్చెరు డీఎస్పీ ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ....నిందితులను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న నిర్మాణ సామగ్రిని స్వాధీనం చేసుకున్నాం. ఈ కేసును చాకచక్యంగా విచారించి నిందితులను అరెస్ట్ చేసిన అమీన్పూర్ సీఐ నరేష్, ఎస్ఐలు, క్రైం సిబ్బందిని అభినందిస్తున్నానని తెలిపారు. పోలీసులు ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

# నాణ్యమైన మద్యమే అమ్మండి

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో నాణ్యమైన మద్యమే అమ్మాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఎక్సైజ్ శాఖపై సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమానాస్పదంగా ఉన్న బ్రాండ్ల విక్రయాలన్నీ నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు, నాణ్యత ఉన్న మద్యం మాత్రమే విక్రయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నూతన మద్యం పాలసీతో రాష్ట్ర ఆదాయం పెరిగిందని చెప్పారు. గతంలో పొరుగు రాష్ట్రాలకు తరలిపోయిన ఆదాయాన్ని ప్రస్తుతం రికవరీ చేయగలిగామన్నారు. ప్రజారోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్, నాటు సారా విక్రయాలు జరగడానికి వీలేదన్నారు. గతంలో అనామక మద్యం బ్రాండ్లు విచ్చలవిడిగా అమ్మారని, నూతన పాలసీ అమలుతో ఆ విక్రయాలు పూర్తిగా తగ్గాయని ఈ సందర్భంగా అధికారులు సిఎంకు వివరించారు. గతంలో మార్కెట్‌లో 68 శాతం మేర అనామక బ్రాండ్లకు చెందిన మద్యమే అందుబాటులో ఉండేదని వారు చెప్పారు. గతంతో పోలిస్తే రూ.10 నుంచి 100 వరకూ ధరలు తగ్గినట్లు సిఎం దృష్టికి తీసుకువెళ్లారు. పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రంలో టాప్ 30 బ్రాండ్ల మద్యం ధరలు తక్కువగా ఉన్నాయన్నారు. పర్మిట్ రూమ్‌లు లేకపోవడం వల్ల ఎక్కడపడితే అక్కడ మద్యం తాగుతున్నారని, దీని వల్ల ఇది సమస్యలకు కారణమవుతుందని అధికారులు వివరించారు. పర్మిట్ రూములకు అనుమతి ఇచ్చి అక్కడి వరకే అనుమతి ఇస్తే ఫలితముంటుందని తెలిపారు


# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 25, 712 కొత్త రేషన్ కార్డులు



కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 14

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 25, 712 కొత్త రేషన్ కార్డులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 1917 రేషన్ షాపుల నుంచి 25, 712 కొత్త రేషన్ కార్డులను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు. అత్యధికంగా కే ఎన్ ఆర్ జిల్లాలో 10, 738 కార్డులుండగా, జగిత్యాల జిల్లాలో 8, 765, పెద్దపల్లి జిల్లాలో 3, 536, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2, 673 కొత్త కార్డులు పంపిణీ చేయనున్నారు. ఉమ్మడి జిల్లాలో 2, 87, 675 కార్డులు కొత్త, వాటితో కలిపి ఉన్నాయి. కొత్తగా చేర్చిన కుటుంబ సభ్యుల సంఖ్య 1, 81, 401గా ఉంది.

# త్వరలో మార్కెట్లోకి డెంగ్యూ టీకా




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

భారత్లో తయారైన మొట్టమొదటి డెంగ్యూ టీకా డెంగీఆల్ త్వరలో మార్కెట్లోకి రానుంది. సంబంధిత మూడో దశ క్లినికల్ ట్రయల్స్ దాదాపుగా పూర్తి కావొచ్చాయని సమాచారం. భారత వైద్య పరిశోధన మండలి, పనసియా బయోటెక్ 8 వేల మందితో 20 నగరాల్లో ఈ ట్రయల్స్ నిర్వహిస్తున్నాయి. ట్రయల్స్ కోసం 10,500 మంది తుది నమోదు అక్టోబర్ నాటికి పూర్తవుతుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.


# హైదరాబాద్‌లో అమానుషం ఆసుపత్రిలో రోగిపై అత్యాచారయత్నం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

హైదరాబాద్ విద్యానగర్‌లోని ఆంధ్ర మహిళా సభ ఆసుపత్రిలో అమానవీయ ఘటన జరిగింది. చికిత్స కోసం వచ్చిన ఓ మహిళ పట్ల వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. అత్యాచారయత్నం చేయడంతో భయాందోళనకు గురైన బాధితురాలు కేకలు వేసింది. దీంతో సిబ్బంది, రోగి బంధువులు అప్రమత్తమై అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బాధితురాలి కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నల్లకుంట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహమ్మారి వెంటాడుతుంది భవిష్యవాణి



సికింద్రాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే బాధ్యత తనదని చెప్పారు. మహమ్మారి వెంటాడుతుందని, రానున్న రోజుల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. అందరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ ఏడాది సంవృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయని తెలిపారు.

# కేరళ రాష్ట్ర తొలి మహిళా డీజీపీ ఆర్ శ్రీలేఖ గత సంవత్సరం బిజెపి లో చేరిన విషయం తెలిసిందే



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

తాజాగా ఆవిడ కేరళ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు గా నియమింపబడ్డారు. అంతకు ముందు anna malai (IPS) గారు కూడా బీజేపీ లోకి చేరి రాష్ట్ర అధ్యక్షుడు అయ్యాడు, ఇప్పుడు జాతీయ కార్యదర్శి అయ్యారు. ముఖ్యంగా చాలా మంది IAS, IPS లు బీజేపీ లో చేరుతున్నారు ఎందుకంటే బీజేపీ మాత్రమే ఈ దేశాన్ని సరైన దారిలో నడిపిస్తుంది అని నమ్ముతున్నారు. స్కాం లు లేని పార్టీ బీజేపీ, వారసత్వ రాజకీయ నాయకులు లేని ప్రజల పార్టీ కార్యకర్తల పార్టీ బీజేపీ అని నమ్ముతున్నారు కాబట్టి మేధావులందరూ బీజేపీ లోకి వస్తున్నారు. ఇంతకు ముందు కేవలం బీజేపీ కి ఓటు మాత్రమే వేసే మేధావులు ఇప్పుడు పార్టీలోకి వచ్చి మరి సేవలు అందిస్తున్నారు. భారత్ విశ్వగురు అవుతుంది అని నమ్ముతున్నారు. ఇప్పటి భారత్ చేసి చూపిస్తుంది కూడా..

# కేజీబీవీలో భోజనంలో పురుగులు... విద్యార్థినుల నిరసన



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 14

మెనూ ప్రకారం భోజనం వడ్డించడం లేదని, నాణ్యత కూడా పాటించడం లేదంటూ ఆందోళన మాకు వచ్చిన గుడ్లు, పండ్లు కూడా సిబ్బందే తీసుకుపోతున్నారని విద్యార్థినుల ఆవేదన వికారాబాద్ జిల్లా మర్పల్లి కేజీబీవీలో ఉదయం పిల్లలను చూసేందుకు తల్లిదండ్రులు రాగా.. పాఠశాలలో భోజనం సరిగ్గా లేదని, తినలేకపోతున్నామని తల్లిదండ్రులకు తెలిపిన బాలికలు దీంతో పిల్లలతో కలిసి పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టిన తల్లిదండ్రులు

# సి ఎస్ ఈ బి బ్రిక్స్ తయారీ ని పరిశీలించి కలెక్టర్ జితేష్ వి పాటిల్



నివాస్ న్యూస్ చుంచుపల్లి

చుంచుపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు.పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కొరకు పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న సి ఎస్ ఈ బి బ్రిక్స్ తయారీ ని పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు.ముఖ్యంగా మట్టి,ఇసుక,సిమెంట్,సున్నం ను సమపాళ్ళలో కలిపి నాణ్యమైన ఇటుకలను తయారు చేసేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పంచాయితీ ఎ ఇ లకు సూచించారు.అదేవిదంగా నిర్దేశిత లక్ష్యంగా అనుకున్న సమయానికి, పని పూర్తి స్థాయిలో అమలాయ్యేలా చూడాలన్నారు.జిల్లాలో ప్రహరీ గోడ అవసరం ఉన్న అన్ని పాఠశాలలకు, ప్రహరీ గోడ నిర్మాణానికి ఈ పాఠశాలను ప్రామాణికంగా తీసుకొని,ఇదే తరహాలోనే నిర్మిస్తామని తెలియజేశారు.

# రేపు రండి.. చర్చిద్దాం

అమరావతి బ్యూరో/న్యూఢిల్లీ బ్యూరో : నదీ జలాల వివాదాలపై చర్చించేందుకు 16వ తేదీన (బుధవారం) ఢిల్లీకి రావాలని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సూచించింది. ఈ మేరకు జలశక్తిశాఖ జాయింట్ సెక్రటరీ ప్రదీప్‌కుమార్ అగర్వాల్ పంపిన లేఖ సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయానికి అందింది. ఈ లేఖలోనే తెలంగాణ ముఖ్యమంత్రికి కూడా ఆహ్వానం పంపుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలోగా ఎజెండా కూడా పంపాలని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం కోరింది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్.పాటిల్ అధ్యక్షతన ఆపెక్స్ కమిటీ సమావేశం జరుగుతుందని, ఆ సమావేశంలో కృష్ణా, గోదావరి నదీ బేసిన్‌ల వివాదాలను చర్చిస్తామని లేఖలో పేర్కొన్నారు. అలాగే ముఖ్యమంత్రులతోపాటు అధికారులు ఎవరెవరు వస్తారనే విషయాలను వెంటనే తెలియజేయాలని కోరింది. కృష్ణా నదీ జలాలు, గోదావరిపై బనకచర్ల ప్రాజెక్టు ఆమోదంపై తదితర అంశాలపై ఉభయ రాష్ట్రాల మధ్య చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే నీటి సమస్యను రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూర్చుని తేల్చుకోవాలని కేంద్రం సూచించిందని, సాధ్యం కాకపోతే తామే కూర్చోబెడతామని చెప్పిందని ఇటీవల ప్రజాశక్తి ప్రచురించిన సంగతి తెలిసిందే.

# పీఎం కిసాన్ నిధి విడుదలకు డేట్ ఫిక్స్

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన 20వ విడత నిధుల కోసం ఎంతో మంది రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు తదుపరి విడత పీఎం కిసాన్ నిధులను ఎకరాకు రూ.2,000 చొప్పున ఈ జులైలోనే విడుదల చేసే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

పీఎం కిసాన్ నిధులను ప్రతి నాలుగు నెలలకు ఒకసారి విడుదల చేస్తారు. చివరి 19వ విడతను 2025 ఫిబ్రవరిలో విడుదల చేశారు. గతేడాది జూన్ వాయిదాను నెల ముగియకముందే విడుదల చేశారు. అయితే ఈసారి నిధుల విడుదలలో జాప్యం జరుగుతుంది.

త్వరలోనే జూన్ వాయిదాలను ఈ జులైలో విడుదల చేయబోతున్నట్లు అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. రైతులు తమ అర్హతను తెలుసుకోవాలని, ఈ-కేవైసీని అప్‌డేట్ చేయాలని సూచిస్తున్నారు. రైతుల చిరునామా కూడా వ్యాలిడేట్ అయ్యేలా చూసుకోవాలని చెప్పారు. కొందరి చిరునామా, లొకేషన్ రికార్డుల్లో తప్పుల కారణంగా అనర్హులుగా మిగిలిపోతున్నట్లు తెలిపారు. కాబట్టి చిరునామాను అప్‌డేట్ చేయాలని చెప్పారు.

పీఎం కిసాన్ భూమి చిరునామా అప్‌డేట్ చేయడం ఎలా?

1. పీఎం కిసాన్ వెబ్సైట్.. https://pmkisan.gov.inలోకి వెళ్లాలి.
2. హెూమ్ పేజీలోని ఫార్మర్స్ కార్నర్ కింద 'స్టేట్ ట్రాన్స్‌ఫర్ రిక్వెస్ట్'పై క్లిక్ చేయాలి.
3. 'రిజిస్ట్రేషన్ నంబర్' లేదా 'ఆధార్ నంబర్' ఎంటర్ చేయాలి.
4. కింద క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాలి.
5. గెట్ ఓటీపీపై క్లిక్ చేయాలి.
6. మొబైల్‌కు వచ్చిన ఓటీపీ అందులో ఫిల్ చేయాలి.
7. మీ పేరు మీద సాగు భూమి రుజువు పత్రాలను అప్‌లోడ్ చేయాలి. (పట్టా పుస్తకాలు, భూ రికార్డులు..మొదలైనవి)
8. మీరు చేసిన మార్పులను సమీక్షించి ఆన్‌లైన్‌లో ఫామ్




సబ్మిట్ చేయాలి.

ఈ-కేవైసీ ఎలా పూర్తి చేయాలి?

ఈ పథకం అధికారిక వెబ్‌సైట్ ప్రకారం పీఎం కిసాన్ రిజిస్టర్డ్ రైతులకు ఈకేవైసీ తప్పనిసరి. ఓటీపీ ఆధారిత ఈ-కేవైసీ, బయోమెట్రిక్ ఈ-కేవైసీ, ఫేషియల్ అథెంటికేషన్ అనే మూడు సులువైన మార్గాల్లో ఈ-కేవైసీని పూర్తి చేయవచ్చు.

పీఎం-కిసాన్ ఇన్‌స్టాల్‌మెంట్ స్టేటస్‌ను ఎలా తనిఖీ చేయాలి?

https://pmkisan.gov.in\ అధికారిక వెబ్‌సైట్ సందర్శించాలి.

'నో యువర్ స్టేటస్'పై క్లిక్ చేయాలి.

మీ రిజిస్ట్రేషన్ నెంబరు లేదా ఆధార్ నెంబరు ఎంటర్ చేయాలి.

లబ్ధిదారుల జాబితాలో మీ పేరు ఉందో లేదో చెక్ చేసుకోవాలి.

పీఎం కిసాన్ స్కీమ్

2019లో అప్పటి ఆర్థిక మంత్రి పీయూష్ గోయల్ మధ్యంతర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించారు. తర్వాత పీఎం కిసాన్ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద డీబీటీ పథకంగా నిలిచింది. దీని కింద అర్హులైన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ.2,000 చొప్పున ఏప్రిల్-జులై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి నెలల్లో ఏటా రూ.6,000 చొప్పున అందిస్తారు.

# వరంగల్ లో మహిళ వైద్యురాలి ఆత్మహత్య

## పచ్చని కాపురంలో బుట్టబొమ్మ చిచ్చు భర్త వ్యామోహం ఖరీదు భార్య ప్రాణ వరంగల్‌లో విషాదం

వరంగల్, నివాస్ న్యూస్ జూలై 14

పర స్త్రీ వ్యామోహం పచ్చని కాపురాల్లో చిచ్చుపెడుతున్న ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. పెళ్లి నాటి ప్రమాణాలకు కొందరు విలువ లేకుండా చేస్తున్నారు. జీవితాంతం కలిసి ఉండాల్సిన ఆలుమగలు ఈ పక్క చూపుల మూలాన అర్థాంతరంగా విడిపోతున్నారు. ఇంకొందరు చంపేందుకు వెనకాడటం లేదు. మరికొందరు కలలన్నీ చెదిరిపోయాయనే నిరాశతో నిండు నూరేళ్ల జీవితానికి మధ్యలోనే ఫుల్ స్టాప్ పెట్టేసి తనువు చాలిస్తున్నారు. వరంగల్ పరిధిలో ఇలాంటి ఘటనే జరిగింది.

వరంగల్‌లో ప్రత్యూష అనే వైద్యురాలి ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. ప్రత్యూష హసన్?పర్తిలోని తన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ప్రత్యూష కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆమె భర్త సృజన్?ను హసన్ పర్తి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ప్రత్యూష తల్లిదండ్రులు చెప్పిన వివరాల ప్రకారం.. ప్రత్యూష భర్త సృజన్ వరంగల్ మెడికవర్ హాస్పిటల్?లో డాక్టర్?గా పనిచేస్తున్నాడు. ప్రత్యూష మరో హాస్పిటల్?లో వైద్యురాలిగా పనిచేస్తోంది. వైద్య వృత్తిలో కొనసాగుతున్న ఈ ఇద్దరూ పెళ్లైన కొంత కాలం బానే ఉన్నారు. వీళ్లకు పిల్లలు కూడా ఉన్నారు.

అయితే.. ఒక ఇన్ స్టాగ్రాం ఇన్ఫ్లుయెన్సర్ మోజులో పడి సృజన్ తన కుటుంబాన్ని నిర్లక్ష్యం చేశాడు. విడాకులు ఇస్తానని ప్రత్యూషను బెదిరించాడు. విషయం పెద్దది చేస్తే ఇన్ ఫ్లుయెన్సర్?ను పెళ్లి చేసుకుంటానని బ్లాక్?మెయిల్ చేశాడు. దీంతో.. ప్రత్యూషకు ఏం చేయాలో పాలుపోలేదు. భర్త మరో యువతి మోజులో పడి తనను, పిల్లలను నిర్లక్ష్యం చేయడంతో తనలో తాను కుమిలిపోయి ప్రత్యూష నరకయాతన అనుభవించింది. ఆ మానసిక ఒత్తిడి కారణంగా ప్రత్యూష ప్రాణాలు తీసుకుందని ఆమె కుటుంబం ఆవేదన వ్యక్తం




చేసింది. సృజన్?కు వరంగల్?కు చెందిన ఒక ఇన్ స్టాగ్రాం ఇన్ఫ్లుయెన్సర్?తో పరిచయం ఏర్పడింది. ఆమెకు, సృజన్?కు ఒక ప్రమోషనల్ ఇంటర్వ్యూ కారణంగా ఏర్పడిన పరిచయం ఇద్దరూ కలిసి చెట్టాపట్టాలేసుకుని తిరిగేంత వరకూ వెళ్లింది.

భార్యాపిల్లలను పట్టించుకోకుండా ఆ ఇన్?ఫ్లుయెన్సర్?తో కలిసి సినిమాలు, షికార్లు.. ఇలా ఈ డాక్టర్, ఇన్?ఫ్లుయెన్సర్ విచ్చలవిడితనానికి అంతూపొంతూ లేకుండా పోయింది. ఇన్ స్టాగ్రాంలో సదరు ఇన్?ఫ్లుయెన్సర్ యువతికి 2 లక్షలకు పైగా ఫాలోవర్స్ కూడా ఉన్నారు. ఆమె చేసిన కొన్ని వీడియోలకు మిలియన్లలో వ్యూస్ ఉన్నాయి. నిన్నమొన్నొచ్చిన శ్రీలీల 'వైరల్ వయ్యారి నేను' పాటకు కూడా ఈ యువతి డ్యాన్స్ చేస్తూ రీల్ చేసి అప్ లోడ్ చేసింది. ఈ బుట్టబొమ్మ అందచందాలకు మైమరిచిపోయిన ఈ డాక్టర్ సృజన్ తన భార్యాబిడ్డలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రత్యూష చావే శరణ్యమని ఆత్మహత్యకు పాల్పడిందని, సృజన్ ఇలా చేస్తున్నాడని చెప్పినా అతని తల్లిదండ్రులు పట్టించుకోలేదని ప్రత్యూష తండ్రి మీడియా ఎదుట వాపోయాడు. తన కూతురి చావుకు కారణమైన సృజన్?ను, అతని తల్లిదండ్రులను, సదరు ఇన్?ఫ్లుయెన్సర్ యువతిని పోలీసులు కఠినంగా శిక్షించి ప్రత్యూషకు న్యాయం చేయాలని ఆమె తండ్రి వేడుకున్నాడు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలెట్లను బాధ్యుల్ని చేయడం తగదు పైలెట్ల సంఘం

అహ్మద్ బాద్/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14

జూన్ 12న అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం ప్రాథమిక నివేదిక సమర్పించిన ఏఏఐబీ పైలట్లదే తప్పు అనేలా కొన్ని వార్తలు ఖండించిన భారత పైలట్ల సంఘం అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై భారత పైలట్ల సంఘం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటనలో పైలట్లదే తప్పు అనే విధంగా వచ్చిన ప్రాథమిక నివేదికను ఎయిర్‌లైన్ పైలట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఎల్పీఏ) తప్పుబట్టింది. ఈ నివేదికలో పైలట్ తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని సూచించడం పట్ల సంఘం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించగా, ఒక్కరు మాత్రమే బయటపడ్డారు.

జూన్ 12న అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్ గాట్విక్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా ఫ్లైట్ 171, టేకాఫ్ అయిన కొద్ది సెకన్లలోనే కుప్పకూలింది. భారత విమాన ప్రమాద దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం, టేకాఫ్ సమయంలో ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిపివేయబడిందని గుర్తించారు. ఆ సమయంలో ఒక పైలట్ మరొకరిని "ఎందుకు ఇంధనాన్ని కట్ చేశావు?" అని ప్రశ్నించగా, నేను ఆఫ్ చేయలేదని మరో పైలట్ జవాబిచ్చినట్టు కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో రికార్డైందని నివేదిక తెలిపింది.

అయితే, ఏఎల్పీఏ ఈ నివేదికను విమర్శిస్తూ, దర్యాప్తు




పక్షపాతంతో కూడుకున్నదని, పారదర్శకత లోపించిందని ఆరోపించింది. దర్యాప్తు ప్రక్రియలో పైలట్లను కనీసం పరిశీలకులుగా చేర్చాలని డిమాండ్ చేసింది. ఈ ఘటనకు సంబంధించి మీడియాలో వస్తున్నవి అసంబద్ధ ఊహాగానాలు అంటూ సంఘం ఖండించింది.

కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కూడా, ఈ నివేదిక ప్రాథమికమైనదని, తుది నివేదిక వచ్చే వరకు ఎవరినీ నిందించవద్దని సూచించారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బోయింగ్ 787-8 విమానంలో ఉన్న ఇంధన స్విచ్‌లు జాగ్రత్తగా రూపొందించబడ్డాయి. వాటిని అనుకోకుండా మార్చడం కష్టం. అయినప్పటికీ, ఈ స్విచ్‌లు ఎందుకు కట్‌ఆఫ్ స్థితికి మారాయనే దానిపై దర్యాప్తు కొనసాగుతోంది. పైలట్ల సంఘాలు ఈ ఘటనలో సాంకేతిక లోపాలు లేదా ఇతర కారణాలను కూడా పరిశీలించాలని కోరుతున్నాయి.

# వచ్చే నెల నుంచి చేనేతలకు ఉచిత కరెంట్ మంత్రి సవిత



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 14**

ఆంధ్రప్రదేశ్ : చేనేత కార్మికులకు మంత్రి సవిత శుభవార్త అందించారు. ఆగస్టు 7వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేనేత కూలీలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పవర్ లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచితంగా అందిస్తామని సవిత ప్రకటించారు. చేనేత కుటుంబాల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆరోగ్య పథకాన్ని కూడా త్వరలో ప్రవేశపెట్టనున్నట్టు చెప్పారు. అలాగే చేనేత ఉత్పత్తులకు ప్రోత్సాహం కల్పించేందుకు కొత్తగా మరిన్ని ఆప్కో కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నట్టు హామీ ఇచ్చారు.

# చైనా పర్యటనలో కేంద్రమంత్రి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**

విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ చైనాలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా చైనా ఉపాధ్యక్షుడు హన్ జెంగ్తో భేటీ అయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడాలని ఆకాంక్షించారు. 2020లో గల్వాన్ ఘటనతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన తర్వాత విదేశాంగ మంత్రి చైనాలో పర్యటించడం ఇదే తొలిసారి.

# 20 కోట్ల రూపాయలతో పటాన్చెరులో ఆడిటోరియం

**త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**
**ఆడిటోరియానికి మాజీ ప్రధాని పివి నరసింహారావు పేరు.**
**ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహం**
**ఆధునిక వసతులు.. 4000 మంది సీటింగ్ సామర్థ్యం**
**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**





**పటాన్చెరు నివాస్ న్యూస్ జూలై 14**

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా 20 కోట్ల రూపాయలతో పటాన్చెరు పట్టణంలో చేపడుతున్న ఆడిటోరియం నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని.. ఆధునిక వసతులతో అందరికీ ఉపయోగపడేలా 4000 మంది సీటింగ్ సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

సోమవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఆడిటోరియం పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు.. తెలంగాణ గొప్పతనాన్ని విశ్వవ్యాపితం చేసిన దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరుని ఆడిటోరియానికి పెడుతున్నట్టు ఆయన తెలిపారు. అదే విధంగా ఆడిటోరియానికి ఎదురుగా పివి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తు తరాలకు పీవీ నరసింహారావు గొప్పతనాన్ని తెలియజేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు, సమీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించుకునేందుకు వీలుగా 6000 స్క్వేర్ ఫీట్స్ సామర్థ్యంతో రెండు అంతస్తుల్లో 2 వేల మంది చొప్పున 4 వేల మంది సీటింగ్ సామర్థ్యంతో.. ఆధునిక సౌండ్



సిస్టం ఏర్పాటు చేసి ఆడిటోరియాన్ని అందంగా తీర్చిదిద్దబోతున్నట్లు తెలిపారు.

ఆడిటోరియం నిర్మాణానికి గతంలో ఎం ఎస్ ఎన్ ఫార్మా పరిశ్రమ 8 కోట్ల రూపాయలు, అరబిందో సంస్థ రెండు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి నుండి నాలుగు కోట్ల రూపాయలు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. వివిధ పరిశ్రమల సహకారంతో మిగిలిన 6 కోట్ల రూపాయల నిధులు ఆడిటోరియం అభివృద్ధికి కేటాయించనున్నట్లు తెలిపారు.

అతి త్వరలో నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ సురేష్, డిఈ నరేందర్ ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై కేంద్రం ఫోకస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 14**

ఎల్లుండి ఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ కీలక సమావేశం తెలుగు రాష్ట్రాల సీఎంలతో భేటీకానున్న కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ఎల్లుండి మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం భేటీలో పాల్గొననున్న ఉత్తమ్‌కుమార్, నిమ్మల రామానాయుడు. పోలవరం-బనకచర్లతో పాటు పలు అంశాలపై చర్చ. రేపు ఢిల్లీకి తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి.

# సినీనటుడు కోట శ్రీనివాసరావు భౌతికకాయానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 14**

కోట శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ముఖ్యమంత్రి.

# ఏజెన్సీలో తహశీల్దార్ నిరంకుశత్వం..!

**పెసా చట్టానికి బుట్టాయగూడెం తహశీల్దార్ తూట్లు**
**పంచాయతీ సర్పంచి, సభ్యులు లేకుండా రెడ్డిగణపవరంలో గ్రామసభ**
**నిర్వాసితులకు భూసేకరణ పేరుతో అడ్డగోలుగా ముందుకు**
**ముగ్గురు గిరిజనేతరులను పిలిచి తీర్మానం చేసేందుకు కుట్ర**
**గ్రామసభను అడ్డుకుని నిరసన తెలిపిన గిరిజనులు**
**జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో, సమర్థిస్తారో?**

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఏలూరు ప్రతినిధి, బుట్టాయగూడెం : ఏజెన్సీలో పెసా (పంచాయతీ విస్తరణ షెడ్యూల్ ఏరియా) చట్టాన్ని తుంగలో తొక్కుతూ బుట్టాయగూడెం తహశీల్దార్, అక్కడి రెవెన్యూ సిబ్బంది అత్యంత నిరంకుశంగా ముందుకు సాగుతున్న తీరు చూస్తే ప్రజాసామ్య దేశంలో ఉన్నామా.. నియంతృత్వ పాలనలో ఉన్నామా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులే అందుకు విరుద్ధంగా అక్రమార్కులకు కొమ్ముకాస్తూ అమాయక గిరిజనులకు అన్యాయం చేస్తున్న పరిస్థితి యథేచ్ఛగా సాగుతోంది. ఏజెన్సీ మండలాల్లోని రెవెన్యూ అధికారులు అక్కడి గిరిజనుల కోసం కాకుండా కొంతమంది అక్రమార్కుల కోసం పని చేస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలవరం నిర్వాసితులకు భూసేకరణ పేరుతో పంచాయతీ సర్పంచి, సభ్యులకు, అక్కడి గిరిజనులకు చెప్పకుండా రెడ్డిగణపవరంలో సోమవారం తహశీల్దార్ గ్రామసభ నిర్వహించేందుకు సిద్ధమైన తీరు చూస్తే అధికారుల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఏజెన్సీలో ఏదైనా పని చేయాలంటే గ్రామసభ ఆమోదం తప్పనిసరి. ఏజెన్సీలో జరిగే గ్రామసభకు పంచాయతీ సర్పంచి అధ్యక్షులుగా, పెసా కమిటీ ద్వారా ఎన్నికైన ఉపాధ్యక్షులు, ఇతరులు సభ్యులుగా ఉంటారు. ఒకవేళ పెసా కమిటీ లేకపోతే గ్రామ సర్పంచి, సభ్యులు, గ్రామంలోని ప్రజలకు తెలియజేసి గ్రామసభ నిర్వహించాలి. ఏజెన్సీలో భూసేకరణ చేయాలన్నా, అభివృద్ధి పనులు




చేపట్టాలన్నా గ్రామసభ తీర్మానం తప్పనిసరి. ఏజెన్సీ ప్రాంతానికి పెసా చట్టం ఒక రక్షణ కవచంలా పనిచేస్తోంది. బుట్టాయిగూడెం తహశీల్దార్ చలపతి మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో గిరిజనులంతా సోమవారం రెడ్డిగణపవరంలో ఆందోళనకు దిగారు. అక్రమార్కులకు అండగా రెవెన్యూ అధికారులు పోలవరం ముంపు గ్రామాల నిర్వాసితుల కోసం 2017లో బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండలాల్లో పెద్దఎత్తున భూసేకరణ చేశారు. కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం, తూర్పుగోదావరి జిల్లాలోని మండలాల నుంచి తరలించిన గిరిజనులకు భూమికి భూమి, కాలనీల కోసం ఆ భూములను ఉపయోగించారు. అప్పట్లో ఇంకా వెయ్యి ఎకరాలకుపైగా భూమి మిగిలింది. దీంతో ఈ భూమిని పోలవరం నిర్వాసితుల అవసరాల నిమిత్తం భవిష్యత్తులో వినియోగిస్తామని అప్పట్లో ఐటిడిఎ పిఒ చెప్పారు. అయితే అలా మిగిలిన వెయ్యి ఎకరాల భూమి ఏమైందో తెలియకుండాపోయింది. అడిగినా రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పడం లేదు. ఇప్పుడు మళ్లీ వేలాది ఎకరాలు భూములు సేకకరించేందుకు రెవెన్యూ అధికారులు పూనుకున్నారు. గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య వివాదాలు నడుస్తున్న భూములను సేకరించి గిరిజనేతర భూస్వాములకు అడ్డగోలుగా సొమ్ము కట్టబెట్టాలని అధికారులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గిరిజనుల సాగులో ఉన్న భూములను అడ్డగోలుగా భూసేకరణ పేరుతో లాక్కుని అక్రమార్కులకు మేలు చేసేలా ముందుకు సాగుతున్నారు. దీనిలో భాగంగా పంచాయతీ సర్పంచి, ఉపసర్పంచి, సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, తహశీల్దార్ తమకు అనుకూలంగా ఉండే గిరిజనేతరులను ముగ్గురిని కూర్చోబెట్టుకుని తీర్మానం చేసేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న గిరిజనులు అక్కడికి చేరుకుని ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులను పిలిపించుకుని తహశీల్దార్ మెల్లగా అక్కడి నుంచి జారుకున్నారు. గ్రామసభ అని ఫ్లెక్సీ పెట్టిన తహశీల్దార్ గిరిజనులు నిలదీసే సరికి గ్రామసభ కాదంటూ బుకాయించారు. గ్రామసభ కాకపోతే ఆ బోర్డు ఎందుకు పెట్టినట్లో ఆయనే చెప్పాలి. నిబంధనలకు విరుద్ధంగా ముందుకు సాగుతున్న తహశీల్దార్, అక్కడి రెవెన్యూ అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో.. లేక సమర్థిస్తారో వేచిచూడాలి.

# బైండ్ల కుల సంగం ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



**పటాన్ చేరు: జూలై 14 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బైండ్ల కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ, సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై జిల్లా కలెక్టర్ కి, సంగారెడ్డి ఆర్.డి.ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది సంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలలో మండల తహసిల్దార్లు బైండ్ల కులస్తులకు వారి కులం ఎస్.సి బి కేటగిరి లో బైండ్ల (10) పేరుతో ఇవ్వడానికి రకరకాల కారణాలు చూపి నిరాకరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులస్తులు ఎస్సీ బీ కేటగిరీలో సీరియల్ నెంబర్ 2 బైండ్ల కేటగిరికి చెందినవారు. నుదుటిన బొట్టు పెట్టుకొని గ్రామాలలోని గ్రామదేవతలను పూజిస్తూ రేణుక ఎల్లమ్మ దేవిని కుల దైవంగా కొలుస్తూ ఎల్లమ్మ దేవి కథలు చెబుతూ ఉండే బైండ్ల కులస్తులు నిజమైన హిందువులు వారు వారి కులం పేరుతో ఎస్సీ సర్టిఫికెట్ తీసుకోవడానికి 100% అర్హులు. కానీ దురదృష్టవశాత్తు కదిలి మండలం మరియు మరికొన్ని మండలాల తహసిల్దారులు వారిని రకరకాల ప్రశ్నలతో వారి కులం పేరుతో సర్టిఫికెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. అందువలన బైండ్ల కులసంగం ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. నిజమైన ఎస్సీలైన బైండ్ల వారికి కులం సర్టిఫికెట్లు ఇవ్వకుండా రిజర్వేషన్ ఫలాలకు దూరం చేస్తూ, అన్య మతస్తులకు ఎస్.సి కులం సర్టిఫికెట్లు ఇస్తూ అక్రమంగా రిజర్వేషన్ ఫలాలు పొందుతున్న వారిని ప్రశ్నించకుండా అసలైన బైండ్ల కులస్తులకు ఇవ్వకపోవడం విచారకరమని వారు తెలిపారు. మా కులంలో అయినా సరే ఎవరైనా అన్య మతాలు స్వీకరిస్తే వారికి ఇవ్వకపోతే మేము ప్రశ్నించమని, కానీ నిజమైన బైండ్ల హిందూ బంధువులకు ఇవ్వకపోతే ప్రశ్నిస్తామని అవసరమైతే ధర్నాలు చేస్తామని, కులం సర్టిఫికెట్లు సాధించడం మా హక్కు అని సాధించేవరకు వదలమని తెలియజేశారు. ఇకనుండి అయినా సంగారెడ్డి జిల్లాలోని అందరు తహసిల్దార్లు బైండ్ల కులస్తులను వారికి వారి కులం సర్టిఫికెట్ ఇవ్వాలని ఆదేశాలు చేశారు.

# కల్వర్టును మరమ్మత్తులు చేసిన కోనేరు అభిమానులు

**కృతజ్ఞతలు తెలిపిన స్థానిక ప్రజలు**




**బెజ్జూర్ మండలం నివాస్ న్యూస్ జూలై 14**

సోమిని న్యూస్ బెజ్జూర్ మండలంలోని సోమిని గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పైన ఉన్నటువంటి రెండు లో లెవెల్ కల్వర్టులలో గత కొన్ని సంవత్సరాల నుండి చెత్త మరియు ఇసుక పేరుకపోయినదని సిర్పూర్ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్పకు చరవాణి ద్వారా గ్రామ ప్రజలు సమాచారం అందించినారు. దీనితో వెంటనే స్పందించి ఆయన జెసిబి ని పంపించి మరమ్మత్తులు చేశారు. బెజ్జూర్ నుండి సోమిని వరకు ఉన్నటువంటి ప్రధాన రహదారికి ఇప్పుడు ఉన్నటువంటి నాయకులు 3 లక్షల రూపాయల బిల్లులను లేపకున్నారు కానీ ఎక్కడి గుంతలు అక్కడే ఉండి ప్రజలకు ఇబ్బందిగా మారినాయి.. వారం రోజులలో అధికారులు లేదా ప్రజాప్రతినిధులైన స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ స్పందించి మరమ్మత్తులు చేయాలని అన్నారు. లేని యెడల 4 గ్రామ పంచాయతీల ప్రజలు, నాయకులు, బెజ్జూర్ మండల కేంద్రంలో మహా ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కృష్ణ పెల్లి ఎంపిటిసి ఆత్రం సాయన్న, పాపన్నపేట తాజా మాజీ ఎంపిటిసి లంగారి శ్రీనివాస్, మూడు గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎపిపిఎస్సి పరీక్షలు : జెసి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

విజయనగరంటౌన్ : ఎపిపిఎస్సి నిర్వహిస్తున్న లెక్చరర్ ఉద్యోగాల పోటీ పరీక్షలను ఎటువంటి ఫిర్యాదులు రాకుండా పకడ్బందీగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ అధికారులను ఆదేశించారు. ఎపిపిఎస్ సి ద్వారా లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న పోటీ పరీక్షల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 15 నుంచి 23 వరకు జిల్లాలో నాలుగు కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాజాంలోని జిఎంఆర్ కాలేజీ, జొన్నాడలో గల లెండి కాలేజీ, గాజులరేగ వద్ద గల ఆయాన్ డిజిటల్ జోన్, చింతలవలస ఎంవిజి ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలలో కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. పరీక్షాకేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అవసరమైన అదనపు బస్సులు ఏర్పాటుచేయాలని ప్రజా రవాణా శాఖ అధికారులను ఆదేశించారు.

# అటవీ శాఖలో 691 పోస్టుల భర్తీ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : అటవీశాఖలో 691 పోస్టులను భర్తీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సి) నోటిఫికేషన్ విడుదల చేసింది. 256 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, 435 అసిస్టెంట్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఎపిపిఎస్సి కార్యదర్శి పి రాజబాబు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రకటించిన పోస్టుల్లో ఒసి, ఎక్స్ సర్వీస్, ఇడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కలిపి 40 శాతం, బిసిలకు 35 శాతం, ఎస్సి, ఎస్టిలకు కలిపి 30 శాతం చొప్పున కేటాయించింది. అభ్యర్థులు ఈ నెల 16 నుంచి ఆగస్టు 5 వరకు కమిషన్ వెబ్‌సైట్ psc.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవచ్చు. పోస్టుల భర్తీకి నిర్వహించే స్క్రీనింగ్, మెయిన్స్ పరీక్షల తేదీలను తరువాత వెల్లడిస్తామని పేర్కొంది.


# ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్

న్యూఢిల్లీ బ్యూరో :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఎపి హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన మద్రాస్ హైకోర్టు జడ్జిగా ఉన్నారు. అక్కడి నుంచి రాష్ట్రానికి బదిలీ చేయాలన్న సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ఆమోదించారు. జస్టిస్ బట్టు దేవానంద్ గతంలోనూ రాష్ట్ర హైకోర్టు జడ్జిగా పని చేశారు.



# మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అన్నదాన కార్యక్రమం





పొన్నూరు: నివాస్ న్యూస్ ప్రతినిధి విజయవాడ వాస్తవ్యులు భీమన అరుణాదేవి 7వ వర్ధంతి సందర్భంగా వారి భర్త భీమన సూరిబాబు మరియు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ , పొన్నూరు వారి ఆధ్వర్యంలో నిడుబ్రోలు రైల్వే స్టేషన్ మరియు పలు ప్రదేశాలలోని యాచకులకు నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ విజయవాడకు చెందిన భీమన అరుణాదేవి వర్ధంతి సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని మా సంస్థ ద్వారా చేయుటకు సహకరించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కార్యదర్శి గుడివాడ పవన్ ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అన్నదానం రక్తదానం చేయాలి అనుకున్న వాళ్లు సంప్రదించండి 8333089722

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించండి : సిహెచ్.బాబూరావు



విజయవాడ: మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని, సమ్మెను విరమింప చేయాలని ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య కన్వీనర్ సిహెచ్.బాబురావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు వేతనాల పెంపు, తదితర న్యాయసమ్మతమైన సమస్యలపై గత కొద్ది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారని అన్నారు. సమ్మె వలన నీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీ ఇతర అత్యవసర పౌర సర్వీసులకు పలు పట్టణాలు, నగరాల్లో అంతరాయం ఏర్పడిందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి స్థితిలో మున్సిపల్ మంత్రి, ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం సరికాదు అని చెప్పారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను పరిష్కరించాలని, వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపచేయాలని, నిలిచిపోయిన పౌర సదుపాయాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల న్యాయ సమ్మతమైన ఆందోళనకు సమాఖ్య తన పూర్తి మద్దతును తెలుపుతున్నదన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యంహెుహెుచేసుకోవాలని సిహెచ్.బాబూరావు కోరారు.

# వరద భయం.. ముంపు వాసుల బతుకు చిద్రం



విఆర్ పురం (అల్లూరి) :నివాస్ న్యూస్ ప్రతినిధి దిగివన కురుస్తున్న వర్షాలకు వరదలు రావడంతో భద్రాచలం దగ్గర శనివారం 41.4 చేరిన గోదావరి శబరి తగ్గుతూ సోమవారం ఉదయానికి 25.3కి చేరింది.వరదల భయంతో ఉపవాసల బ్రతుకు చిత్రం మారిపోయింది ప్రతి వేట ఇదే వెతలు అనుభవిస్తుంటారు. పోలవరం ప్రాజెక్ట్ ముంపు నిర్వాసితులు. ప్రాజెక్టు నిర్మించటం ముఖ్యమే అయినప్పటికీ ఆ ప్రాజెక్టు కింద ఎక్కువ నిర్వాసితులుగా మారిన త్యాగమూర్తుల వెతలు మాత్రం ఎప్పటికీ ఇప్పటికీ ఏ పాలకులు పట్టించుకోని వైనం ముంపు వాసుల బ్రతుకు చిత్రంలో తారసపడతాయి ప్రాజెక్ట్ కారణంగా కాపర్ డ్యాం ప్రభావంతో అతి తక్కువ వరద రీడింగ్ తో ఊర్లకు ఊర్లే గోదారమ్మ ముంచేత్తే సమయం ఆసన్నమైంది ఈ నేపథ్యంలో అటు పాలకుల వైఫల్యాలు ఇటు ప్రభుత్వాల విధానాలతో ఎప్పుడు నిర్వాసితులు అనేక అవస్థలు ఎదుర్కొంటూనే ఉంటారంటానికి గోదావరి వరదల ఉధఅతి నిదర్శనంగా మారుతుంది గతంలో వరద వస్తే ఇలా ఊర్లను విడిచి వెళ్ళేది కానీ ఇప్పుడు అదే గోదావరి వరద కాపర్ డ్యామ్ తో ఊర్ల మీద 20 రోజులు ముంపు లో ఉండాల్సిన దుర్భర స్థితిని కల్పించారు పాలకప్రభుత్వాలు ముందు ప్రాజెక్ట్ కారణంగా నిర్వాసితులు అవుతున్న ప్రజలకు పునరావాసం ప్యాకేజీ అన్ని వసతులు ఇచ్చి ఇక్కడ నుండి ఖాళీ చేయించాక మాత్రమే ప్రాజెక్టు నిర్మించాల్సిన అవసరం ఉన్నప్పటికీ చట్టాన్ని పక్కన పాలకులు ముందు ప్రాజెక్టును నిర్మించడం వలన ప్రతి సంవత్సరం వరద ముంపు అధికంగా ఉంటుందని ఆయా గ్రామాల నిర్వాసితులు మొర పెట్టుకుంటున్నారు ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు పునరావాసం ప్యాకేజీ వారికి కేటాయించిన కాలనీలలో వసతులు కల్పించాలని ఆ తర్వాతనే ప్రాజెక్ట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులు వేడుకుంటున్నారు.

# సాగునీటి కోసం తూములలో పూడికలు తీయించాలి : శీలం నారాయణరావు



మొవ్వ (కృష్ణా) నివాస్‌న్యూస్ ప్రతినిధి తూములలో పూడిక తీయించిరైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిశీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం ఆయన కూచిపూడి లో మాట్లాడుతూ మొవ్వ మండల పరిధిలోని అవురుపూడి సెంటర్ నుండి కోసూరు వెళ్లే జిల్లా పరిషత్ రోడ్డు కఅంగిపోయి దాని కింద ఉన్న పంట కాలువ తూములు పూడి పోవడంతో సాగునీరు రాక ఇబ్బందులు రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యపై గత వేసవిలో గ్రామ సచివాలయంలో ఆర్ అండ్ బి అధికారులకు సంతకాలతో కూడిన అర్జీని అందించిన అధికారులు స్పందించలేదని ఆరోపించారు. అధికారులు స్పందించక పోవడంతో ఆయుకట్టు రైతులు స్పందించకపోవడంతో ఆయుకట్టు స్వయంగా పూడికలు తీసుకుంటున్నారని వివరించారు.. కానీ ఇంతవరకు చర్యలు చేపట్ట నందున, సాగునీరు రాక ఇబ్బంది పడుతున్న అవురిపూడి గ్రామ రైతులు పూడికలు తీసేందుకు సిద్ధపడ్డారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా సమస్యను పరిశీలించి సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామ సెంటర్లో ఉన్న చిరు వ్యాపారస్తులు కాలువలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లు నీటి ప్రవాహానికి అడ్డుపడటంత దిగువ ప్రాంతాలకు సాగునీరు అందడం లేదని అన్నారు. కావున పంచాయతీ అధికారులు కాలువలో చెత్తా, చెదారం ప్లాస్టిక్ కవర్లు వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జాన్వీకపూర్ కి మళ్లీ షాక్ ఇచ్చిన యూనిట్!



ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది ఆ సినిమా విడుదల వాయిదాతో జాన్వీ కపూర్ ఇబ్బంది పడుతోందా? కొత్త ఏడాది ఆరంభంలోనే అమ్మడికి ఇక్కట్లు తప్పడం లేదా? అంటే సన్నివేశం అలాగే కనిపిస్తోంది. ప్రస్తుతం జాన్వీ కపూర్ లో బాలీవుడ్ లో 'పరమ్ సుందరి', 'సన్నీ సంస్కారీకి తులసీ కుమారీ'లో నటిస్తోంది. వీటితో పాటు తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న 16వ చిత్రంలోనూ నటిస్తోంది. అయితే ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారీ' మరోసారి వాయిదా పడింది. అనుకున్న టైమ్ లో షూటింగ్ పూర్తి కాకపోవడంతో వాయిదా వేసారు. ఈ సినిమా ఇంకా 25 రోజులు షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. దీంతో ఈ సినిమా ఎప్పుడు షూటింగ్ పూర్తవుతుంది? ఎప్పుడు రిలీజ్ అవుతుంది? అన్న దానిపై మరోసారి నీలి నీడలు కమ్ముకున్నాయి. అయితే ఈ సినిమా ఇలా వాయిదా పడటం కారణంగా జాన్వీ కి ఇతర సినిమాలతో డేట్లు క్లాష్ అవుతున్నాయట. ముఖ్యంగా రామ్ చరణ్ తో నటిస్తోన్న సినిమా షూటింగ్ కి అంతరాయం ఏర్పడుతుందట. జాన్వీ కపూర్ 25 రోజుల్లో 15 రోజుల పాటు కంటున్యూగా షూటింగ్ కి హాజరవ్వాల్సి ఉందట. అయితే చరణ్ సినిమాకి కేటాయించిన డేట్లలోనే ఈ 15 రోజులు కూడా క్లాష్ కి వస్తున్నాయట. దీంతో జాన్వీ కపూర్ కి ఏం చేయాలో అర్థం కాని సందిగ్ధంలో పడిందంటున్నారు. ఒకే సమయంలో ముంబై టూ హైదరాబాద్ తిరగడం సాధ్యం పడదు. రెండు సినిమాల షూటింగ్ ఒకే చోట అయితే ఇబ్బంది ఉండదు 'సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి' షూటింగ్ లను ఇప్పటివరకూ అలాగే బ్యాలెన్స్ చేసుకుంటూ వచ్చింది. కానీ రామ్ చరణ్ సినిమా షూటింగ్ హైదరాబాద్ లో జరుగుతుంది కాబట్టి వీలు పడదు. ఈ నేపథ్యంలో డేట్లు క్లాష్ అవ్వకుండా చరణ్ మేకర్స్ నో, హిందీ సినిమా వాళ్లనే సర్దుబాటు చేయమని అడగాల్సిన పరిస్థితి. డిలే కారణంగా వాయిదా వేసారు కాబట్టి ఈ విషయంలో బాలీవుడ్ మేకర్సే వెనక్కి తగ్గాల్సి ఉంటుంది. ఇప్పటికే చరణ్ సినిమాకి సంబంధించి జాన్వీ షెడ్యూల్ ఫిక్స్ అయింది.

# టెంపర్ బ్యూటీ మరణ వార్తలు.. అసలు మ్యాటర్ ఇదే!




నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు. పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా బంగీ జంపింగ్ చేసేందుకు ప్రయత్నించిన నోరా ఫతేహి ప్రమాదవశాత్తు మరణించింది అంటూ సోషల్ మీడియాలో పుకార్లు వచ్చాయి. అందుకు సంబంధించిన ఒక వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అడవిలో చేసిన ఆ జంపింగ్ సమయంలో ప్రమాదం జరిగి మహిళ కింద పడ్డట్టుగా వీడియోలో ఉంది. ఆ వీడియోలో ఉన్న వ్యక్తి నోరా ఫతేహి అన్నట్లు అనిపిస్తుంది. దాంతో ఆమె ఫ్యాన్స్‌తో పాటు నెటిజన్స్ అంతా షాక్ అయ్యారు. నోరా ఫతేహి గురించి తెలుసుకునేందుకు చాలా మంది ఆమెను సోషల్ మీడియా ద్వారా పలకరించారు దుల్లగొడుతున్నాం ప్రమాదం జరిగినట్లు చూపించిన వీడియో మార్ఫింగ్ అయ్యి ఉంటుందని మొదటి నుంచి కొందరు అంటున్నా, అలా చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా ఎన్టీఆర్ టెంపర్ సినిమాలో ఐటెం సాంగ్ చేసి తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితురాలైన బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి చనిపోయిందనే వార్తలు ప్రముఖంగా వచ్చాయి. కొన్ని గంటల్లోనే వార్తలు దావానంలా వ్యాప్తి చెందడంతో వెంటనే ఆమె టీం స్పందించింది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను నమ్మవద్దు అంటూ వారు పేర్కొన్నారు. ఆ వీడియోలో ఉన్నది నోరా కాదని వారు క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం నోరా ఫతేహీ తన పుట్టిన రోజు వేడుకలను జరుపుకుంటుంది. సోషల్ మీడియా ద్వారా తన పుట్టిన రోజుకు సంబంధించిన ఫోటోలను వీడియోలను షేర్ చేస్తూ వచ్చింది. దాంతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజం కాదని మరోసారి క్లారిటీ వచ్చింది. కొందరు కావాలని ఆ వీడియోను మార్ఫింగ్ చేశారని, అలాంటి పనులు చేయడం ద్వారా సెలబ్రెటీల అటెన్షన్ దక్కించుకోవచ్చు అని భావిస్తున్నారేమో. కానీ పుకార్లను వ్యాప్తి చెందించడం ద్వారా సదరు సెలబ్రెటీ ఫ్యాన్స్, సన్నిహితులు ఎంతో ఆందోళనకు గురి అవుతారనే విషయాన్ని గుర్తించాల్సిన అవసరం ఉంది కెనడాలోని టొరంటోలో పుట్టిన నోరా ఫతేహి బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి సక్సెస్‌లను దక్కించుకుంది. మొరాకో సంతతికి చెందిన ఫ్యామిలీలో పుట్టిన నోరా ఫతేహి యార్క్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రంలో అంతర్జాతీయ సంబంధాలను అభ్యసించి గ్రాడ్యుయేషన్ దక్కించుకుంది. బాలీవుడ్‌లో సినిమాలతో అలరించిన నోరా చాలా సార్లు తాను భారతీయురాలిని అనే భావన కలుగుతుందని చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ 9లో పాల్గొనడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. ప్రస్తుతం కాంచన 4 సినిమాతో పాటు మరో రెండు మూడు సినిమాల్లో నటిస్తోంది. తెలుగు ప్రేక్షకులకు ఐటెం సాంగ్స్‌తో చేరువ అయిన నోరా ఫతేహీ టాలీవుడ్‌లో ముందు ముందు మరిన్ని సినిమాల్లో నటించాలని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది.

## చెప్పుతో కొట్టాల్సింది.. 'దంగల్' నటికి నిర్మాత సలహా!

అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. 'దంగల్' ఫేం ఫాతిమా సనా షేక్ దక్షిణాదిన తనకు కాస్టింగ్ కౌచ్ ఎదురైందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో నిర్మాతను చెప్పుతో కొట్టాల్సిందని తెలుగు నిర్మాత ముత్యాల రాందాస్ అన్నారు. కమిట్ మెంట్ అడిగిన నిర్మాతను నిలదీయాల్సిందని, చెప్పుతో కొట్టి, ఆ తర్వాత వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేసి ఉండాల్సిందని రాందాస్ అన్నారు. తెలుగు సినీపరిశ్రమలో లైంగిక వేధింపుల అంశంలో బాధితుల తరపున కమిటీలు పని చేస్తున్నాయని కూడా ముత్యాల రాందాస్ తెలిపారు. ఆమిర్ ఖాన్ 'దంగల్' చిత్రంతో ఆరంగేట్రం చేసిన ఫాతిమా సనా షేక్, టాలీవుడ్‌లో కాస్టింగ్ కౌచ్ గురించి కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫాతిమా బాలీవుడ్ బబుల్ తో మాట్లాడుతున్న ఇంటర్వ్యూ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దక్షిణాదిన నిర్మాతలు, కాస్టింగ్ ఏజెంట్లతో తన అనుభవాలను షేర్ చేసుకుంది. తాను బాలీవుడ్ లో అడుగుపెట్టక ముందు అవకాశాల కోసం తొలిగా దక్షిణాదిన ప్రయత్నించానని, అక్కడ నటిస్తే బాలీవుడ్ లో అవకాశాలు సులువుగా వస్తాయని ఆశించానని ఫాతిమా అన్నారు. మరో మసాలా సినిమాకి సీక్వెల్! అయితే టాలీవుడ్ లో కాస్టింగ్ ఏజెంట్లు 'ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నావా?' అని పదే పదే రెచ్చగొట్టారని ఫాతిమా వ్యాఖ్యానించారు. నేను కష్టపడి పనిచేస్తానని, పాత్రకు అవసరమైనది చేస్తానని వారికి చెప్పానని తెలిపింది. అయినా కాస్టింగ్ ఏజెంట్ పదే పదే అదే విషయం రిపీట్ చేసాడు. నేను మూగదానిని అయిపోయాను అని ఫాతిమా అన్నారు. హైదరాబాద్ లో పెద్ద, చిన్న నిర్మాతలు కాస్టింగ్ కౌచ్ గురించి చాలా బహిరంగంగా మాట్లాడుతారని తెలిపింది.

నివాస్ న్యూస్

# నేను ఇడ్లీ బ్యూటీని..మూడు పూటలైనా నో ప్రోబ్లమ్!



సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. నిధి అగర్వాల్ కెరీర్ లో నెమ్మదిగా సాగుతోన్న సంగతి తెలిసిందే. చెప్పుకోవడానికి చేతిలో 'హరి హర వీరమల్లు', 'రాజాసాబ్' లాంటి అగ్ర హీరోల చిత్రాలున్నా? వాటి రిలీజ్ విషయానికి వచ్చే సరికే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. సంవత్సరాలుగా సినిమాలు సెట్స్ లో షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్ట్ లపై నిధి చాలా ఆశలు పెట్టుకుంది. వాటితో సక్సెస్ అందుకుని బిజీ భామగా మారాలని చూస్తోంది. మరి ఈ ప్రయత్నం ఎంత వరకూ సక్సెస్ అవుతుందో చూడాలి. ఏం జరుగుతుంది? రెండు సినిమాలపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. సక్సెస్ అయితే నిధి కి కలిసొచ్చే అవకాశాలు ఎక్కువ గానే ఉన్నాయి. ఆ సంగతి పక్కన బెడితే తాజాగా నిధి అగర్వాల్ కి ఇడ్లీ అంటే ఎంత ఇష్టమో ఎంత ఇష్టమో బయటకు వచ్చింది. ఆహార పదార్థాల్లో ఏది ఇష్టం అంటే? అమ్మడు వెంటనే ఇడ్లీ అని సమాధానం ఇచ్చింది. ఇడ్లీ ఉదయమే కాదు..మధ్యాహ్నం లంచ్ లో ...రాత్రి డిన్నర్ లో పెట్టినా ఇష్టంగా ఆరగిస్తుందిట. ఇంట్లో ఇడ్లీ ఉంటే ఇంకే పదార్థాలు అవసరం లేదుట. మూడు పూటలు ఇడ్లీ తినేసి సంతోషంగా ఉంటానంటోంది. సాధారణంగా ఇడ్లీ అంటే చాలా మంది ఇష్టడరు. కానీ నిధి అగర్వాల్ మాత్రం అలాంటి వాళ్లకు భిన్నం అంటోంది. ఇడ్లీ ఆరోగ్యానికి మంచిందంటోంది. ఇడ్లీ ఎక్కడ చూసినా నోరూరిపోతుందిట. ఇడ్లీ తర్వాత ఫ్రెంచ్ ఫ్రైస్ వీక్ నెస్ గా చెప్పుకొచ్చింది. డైటింగ్ వల్ల వాటికి దూరంగా ఉండాల్సి వచ్చినప్పుడు చాలా బాధపడుతుందిట.